# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం 23 ఆగస్టు 2024 పేజీలు 8





## వర్షాకాలంలో సెల్లార్‌తో...

# అక్రమ నిర్మాణం

### ప్లాట్ సైజు 95 గజాలు..! పర్మిషన్ మాత్రం 30 గజాలకే.. అక్రమ సెల్లార్ అదనం..!

- 30 గజాల ఇంటి అనుమతులతో ఆ 95 గజాల్లో కమర్షియల్ నిర్మాణ పనులు..
- వర్షాకాలంలో యధేచ్ఛగా అక్రమ సెల్లార్ నిర్మాణం.. 30 గజాలకు బదులు 95 గజాల్లో నిర్మాణం..
- గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 పరిధి నర్సాపూర్ హైవే రోడ్డులో ఈ వ్యవహారం..
- సూరారం సిద్ధం వినాయక నగర్‌లోని ప్రమాదకర అక్రమ నిర్మాణానికి స్పీకింగ్ ఆర్డర్‌లతో వసూళ్ళు..?
- 2024 ఏప్రిల్ 27న 5 అంతస్తుల నిర్మాణం అక్రమం అంటూ సర్కిల్-26 స్పీకింగ్ ఆర్డర్ జారీ ..
- చర్యలు తమకు సంబంధం లేదంటూ.. టాస్క్ ఫోర్స్ చర్యల పేరుతో 4 నెల్లుగా కాలయాపన..
- డబ్బులు దండుకున్నారంటే..! టాస్క్ ఫోర్స్ సిబ్బందికి కూడా ముడుపులు వెళ్తాయట..?
- ఫార్మాలిటీ కోసమే అనుమతులు..! నిబంధనలు తుంగలోతొక్కి పట్టించుకోని అధికారులు..
- సర్కిల్-26 డిప్యూటీ కమిషనర్‌కి, టౌన్‌ప్లానింగ్ అధికారులతో ప్రస్తావించినా చర్యలు శూన్యం..



నర్సాపూర్ హైవే ఆక్రమణతో 30 గజాల్లో నిర్మించాల్సి ఉండగా.. 100 గజాల్లో సెల్లార్‌తో అక్రమ నిర్మాణం.

-2లో

జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ వ్యవస్థలో కొందరు అధికారుల చేతివాటానికి హద్దూ అదుపు లేకుండా పోతోంది..! తీసుకున్న అనుమతులకు, చేపడుతున్న నిర్మాణాలకు అస్సలు సంబంధం ఉండదు.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేక ప్రమాదకర అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారు.. ప్రతి నిర్మాణంలో టౌన్‌ప్లానింగ్ లంచగొండితనాన్ని కళ్ళకు కట్టినట్లు బహిర్గతం చేస్తుంది.. జీహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌లు ఇలా అధికారులు ఎంత మంది ఉన్నప్పటికీ..! టౌన్‌ప్లానింగ్ అధికారుల కరెప్షన్ "మూడు పూవులు ఆరు కాయలు" అన్న చందంగా కొనసాగుతుంది.. సుదీర్ఘకాలం సుమారు 9 ఏళ్ళుగా జంట సర్కిల్‌లలో విధులు నిర్వర్తిస్తూ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా టౌన్‌ప్లానింగ్‌లో అధికారిక దోపిడీ ఇదేనేమో..? ఉల్లంఘించే నిబంధనలు.. (1)..సెట్‌బ్యాకులు ఉండవు.. (2)..కమర్షియల్ ఇవ్వాల్సిన చోట రెసిడెన్షియల్ అనుమతులు ఇస్తారు.. (3)..పార్కింగ్ం2 పర్మిషన్ తీసుకుని, అదనపు అంతస్తులు, పార్కింగ్‌లో కమర్షియల్ షెట్టర్‌లు.. (4)..రెండు ఇంటి నిర్మాణ అనుమతులు తీసుకుని ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించుకోవడానికి టౌన్‌ప్లానింగ్ బేరం కుదుర్చుకుని లక్షల్లో దండుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి..! మరోవైపు అక్రమ కట్టడాలు కూడా కళ్లముందు నేటికీ సాక్షాత్కరిస్తున్నది ఉన్నతాధికారులు గమనించాలి.. రంగులేస్తే రైటైపోతుందనే మూర?పు అసలోచనలకు నిదర్శనాలు ఉన్నాయి.. ఒకసారి కూల్చివేసి, ఆతర్వాత పనులు పూర్తిచేదినవి 100/100 ఉన్నాయని "పెన్ పవర్" ఎప్పటికప్పుడు నిరూపిస్తుంది..! అయినప్పటికీ ఉన్నతాధికారులు "బెల్లం కొట్టిన రాయిలా" వ్యవహరిస్తూ అక్రమ కట్టడాలు ప్రోత్సహిస్తున్నారు..

మాధవ్ పత్తి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 22 :

## ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్‌పై నిఘా పెట్టండి..

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..
- నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాలి..

-3 లో



## తల్లిని హత్య చేసిన.. తాగుబోతు తనయుడు..

### జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన..

- తాగుడుకు బానిసైన నిందితుడు.. తాగొద్దని మందలించిన తల్లి..
- తాగుబోతు భర్తను వదిలి దూరంగా ఉంటున్న నిందితుని భార్య..
- అనుమానంతో కొడుకును పోలీసులు విచారణ..! కొడుకే నిందితుడిగా నిర్ధారణ..

-3లో



మృతురాలు యాదమ్మ(64) ఫైల్ ఫోటో



తల్లిని హతమార్చిన తనయుడు వేణు..

# వర్షాకాలంలో సెల్లార్‌తో.. అక్రమ నిర్మాణం..










పరిసర భవనాలకు ప్రమాదకరంగా అక్రమ సెల్లార్..




- మొదటి పేజీ తరువాయి

జీహెచ్ఎంసి సర్కిల్–26లో "ఎవరికి వారే యమునా తీరే" అన్న చందంగా తయారైంది అధికారుల తీరు.. టౌన్‌ప్లానింగ్ అధికారులకు కూడా చెప్పలేని స్థితిలో డిప్యూటీ కమిషనర్ ఉండటం బాధాకరం..!ఒకవేళ చెప్పినా డిప్యూటీ సిటీప్లానర్ లెక్కచేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.. గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్–26 పరిధిలోని 129 సూరారం డివిజన్‌లో అనుమతులకు, నిర్మాణాలకు పొంతన లేకుండా పోతోంది.. అధికారుల కక్కుర్తికి అక్రమ నిర్మాణాలు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.. గాజులరామారం సర్కిల్–26లో టౌన్‌ప్లానింగ్ అధికారికి హోదాకు తగ్గట్టు విధుల్లో పారదర్శకత లేదని స్పష్టమవుతుంది.. పలు అక్రమ కట్టడాలను డిప్యూటీ కమిషనర్‌తో ప్రస్తావించినా, ప్రయోజనం శూన్యం.. అసలు టౌన్‌ప్లానింగ్ వ్యవస్థతో ఉప కమిషనర్‌కి సంబంధం ఉంటుందో లేదో అనే సందేహం కూడా వస్తుంది.. అక్రమ నిర్మాణాల ఫిర్యాదు ఏదైనా, వాళ్ళకే చెప్పమని డిప్యూటీ కమిషనర్ సర్ సెలవిస్తున్నారు.. కానీ టౌన్‌ప్లానింగ్ వ్యవస్థేమో అక్రమార్కులతో చేతులు కలిపి ప్రశ్నించే వారి ఫోన్‌లు ఎత్తరు, సమాధానం చెప్పరు.. మరో విషయం చర్చకు తెస్తే జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ వ్యవస్థను అక్రమ నిర్మాణాల కోసమే ఏర్పాటు చేశారా అనిపిస్తుంది..? ఒక్క కూకట్‌పల్లి జోన్‌లోనే అధికారుల దోపిడీకి అంతు లేకుండా పోతోంది.. నిబంధనలు పాటించక పోతే, టిజి–బిపాస్ చట్టాలెందుకు..! ఈ నిర్మాణ అనుమతులు ఎందుకు..? అధికారుల కరెప్షన్‌కి మార్గాలను, అనధికారికంగా చట్టాల రూపంలో అమలు చేస్తున్నారా..? ప్రమాదాలు సంభవిస్తే గానీ తెలీదు..! టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ ఏమేరకు దోపిడీకి పాల్పడిందో..?

"మహానగరంలో మాయ గాళ్ళు" ఇది ఒకప్పటి సినిమా పేరు.. కానీ కొందరు జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులకు సరిగ్గా సరిపోతుంది.. జీహెచ్ఎంసి అంటేనే అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది.. కమర్షియల్ వ్యాపారంగా మారిందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. జీహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, ఇద్దరూ ఐఏఎస్ అధికారులే అయినప్పటికీ.. అక్రమ నిర్మాణాలను కట్టడి చేయలేక పోతున్నారు.. గాజులరామారం సర్కిల్-26 పరిధి 129 డివిజన్‌లో అక్రమ కట్టడాలు, టౌన్‌ప్లానింగ్ అధికారుల చేతివాటానికి ప్రత్యక్ష నిదర్శనం..

## 30 గజాల్లో అనుమతి..! 100 గజాల్లో అక్రమ నిర్మాణం..! అక్రమ సెల్లార్ అదనం..!


సూరారం ఎక్స్ రోడ్డు సమీపంలో నర్సాపూర్ హైవేకు ఓ వైన్ షాపు పక్కనే "95.5 గజాల్లో" ఓ వ్యక్తి..! స్టిల్ట్‌ం2 రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేసుకున్నారు.. ప్లాటు 95.5 గజాలుగా జీహెచ్ఎంసి పర్మిషన్‌లో పేర్కొన్నదే.. మరో ముఖ్య విషయం ఏమిటంటే, నర్సాపూర్ హైవే హెచ్ఎండిఏ 200 ఫీట్ల ప్రపోజల్ రోడ్డు.. జీహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అనుమతులు కూడా నిబంధనలకు లోబడి అనుమతులు జారీ చేయాలి.. సర్కిల్–26 టౌన్‌ప్లానింగ్ అధికారులు రోడ్డు ఎఫెక్టెడ్ కింద "45.3 గజాలు" పోగా..! మిగిలిన "నెట్ ప్లాట్ ఏరియా 50.2 గజాలు"గా నిర్ధారించారు.. ఇందులోనూ మరో "3 మీటర్లు" సెట్‌బ్యాక్ ఫ్రంట్ సైడ్ వదిలి నిర్మాణం చేపట్టాలి.. మొత్తం మిగిలిన 30 గజాల్లో "ఇంటి నిర్మాణం చేపట్టాలి కానీ..! సదరు నిర్మాణ దారుడు, నిబంధనలకు తిలోదకాలు వదిలి..! దరఖాస్తు చేసుకున్న విధంగా, 95–100 గజాల ప్లాట్‌లో వర్షాకాలంలో అక్రమ సెల్లార్ తవ్వడం నిషేధం అయినప్పటికీ.. దర్జాగా సెల్లార్ తవ్వకాలతో, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి పనులు సాగుతున్నాయి.. ఈ విషయంపై అధికారుల పర్యవేక్షణ లేకపోగా, సమాచారం చేరవేసినా..! గాజులరామారం టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకునే పరిస్థితిలో లేరు.. స్థానికులు ఫిర్యాదు చేసినా, డిసిపి, టిపిఎస్ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.. పనులు ప్రారంభంలో ఉన్నప్పుడే నిలిపి వేయకుండా..! అధికారుల సహకారంతో ప్రమాదకర కట్టడాలు వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు..

## "5 అంతస్తుల" అక్రమ నిర్మాణానికి "స్పీకింగ్ ఆర్డర్" జారీచేసి 4 మాసాలైనా చర్యల్లేవు..

గాజులరామారం సర్కిల్‌లో సూరారం 129 డివిజన్ సిద్ధివినాయక నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా..! "గ్రౌండ్+5" అంతస్తులు నిర్మాణానికి టౌన్‌ప్లానింగ్ బహిరంగ సహకారం.. సెట్‌బ్యాకులు లేకుండా "గ్రౌండ్+3" అంతస్తులు నిర్మించి 4వ అంతస్తుకు పిల్లర్‌లు కూడా రైజ్ చేసినప్పుడు జీహెచ్ఎంసి అధికారులు "షో"కాజ్" నోటీసు నెం. 5066/UC/TPS/C26/KPZ/ GHMC/2024 dt: 18.04.2024. జారీచేశారు.. అక్రమార్కుల నుండి సమాధానం రాలేదు.. ఆతర్వాత స్పీకింగ్ ఆర్డర్‌ను 27–04–2024న TS-BPASS చట్టం 2020 అండ్ GHMC చట్టం 1955 కింద స్పీకింగ్ ఆర్డర్ జారీచేశారు.. నెం. 5066/UC/TPS/C-26/KPZ/GHMC/2024.. అయితే స్పీకింగ్ ఆర్డర్ జారీచేసే నాటికి "గ్రౌండ్+3" అంతస్తులతో 4వ అంతస్తుకు పిల్లర్‌లు మాత్రమే ఉండగా..! టౌన్‌ప్లానింగ్ సౌజన్యంతో ప్రస్తుతం 4వ అంతస్తుతో పాటు మొత్తం "గ్రౌండ్ం5" ఫ్లోర్‌లు పూర్తిచేసి బయట రంగులు లోపల పనులు చేపడుతున్నారు.. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమా..? అక్రమార్కులతో భేరం కుదుర్చుకోవడమా..? జీహెచ్ఎంసి కమిషనర్ తేల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

## అనుమతులు ఉన్నా..! లేకున్నా..! అక్రమ కట్టడాలు కామన్..!

2019లో కొత్త మున్సిపల్ చట్టాన్ని ఏ ఉద్దేశంతో గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిందో కానీ..! ఆచరణలో మాత్రం విఫలం అయిందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. చట్టం సరైనదే అయినప్పటికీ అధికారుల చేతుల్లో కీలు బొమ్మగా తయారైందని స్పష్టమవుతుంది.. మున్సిపల్ చట్టంలో మరో ప్రధానమైనది "టాస్క్ ఫోర్స్ కమిటీ"ఏర్పాటు..! దీంతో అక్రమ కట్టడాల నియంత్రణలో భాగంగా ఉన్న చైన్‌మెన్‌లతో పాటు, న్యాక్ ఇంజనీర్‌ల వ్యవస్థను మరింతగా విస్తరించారు.. అయినప్పటికీ అక్రమ నిర్మాణాల సంఖ్య శాతం రోజురోజుకు పెరుగుతుందే కానీ..! తగ్గటం లేదు.. ఒక్క కూకట్‌పల్లి జోన్, సర్కిల్–26 పరిధిలోనే "ఎపిసోడ్‌లు" రాసినా తరగని అక్రమ కట్టడాలు ఉన్నాయి.. మిగతా సర్కిల్‌ల పరిస్థితి పరిశీలిస్తే అధికారుల నిర్వాకం బయటపడుతుంది.. జోన్‌లో టాస్క్ ఫోర్స్ కమిటీకి ఒకనోడల్ అధికారి ఉంటారు.. ఆరు నెలలకు ఒక డిప్యూటీ కమిషనర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.. సర్కిల్ అధికారులు ఏది చెబితే దానిపైనే చర్యలు తీసుకుంటారు.. కానీ వాళ్ళు చెప్పరు, వీళ్ళుచర్యలు తీసుకోరు.. ఏదిఏమైనప్పటికీ అనుమతులు ఉన్నా అక్రమమే లేకున్నా అక్రమమే..! అన్నట్టు జీహెచ్ఎంసి వ్యవస్థ తయారైందని ఆరోపణలు వస్తున్నాయి..



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
Office of the Dy. Commissioner,
Circle No.26, Kukatpally Zone,
Gajularamaram, Hyd.

Speaking Order issued under TS-bPASS Act 2020 & GHMC Act 1955

No.5066/UC/TPS/C-26/KPZ/GHMC/2024 Dt.27.04.2024

Sub: GHMC – T.P.Section – Circle No.26 – Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram – Speaking order issued under TS-bPASS Act 2020/ GHMC Act 1955– Regarding.

Ref: 1.This office permit No.NIL
2.This Office registered under UCIMS vide UC No.5066.
3.This office Show cause Notice No.5066/UC/TPS/C26/KPZ/GHMC/2024 dt: 18.04.2024.
4.Your Reply: Nil.

******

Whereas, it is to inform that you have made the following Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram, which is contrary to the provisions of TS-Bpass& GHMC Act and Bye- Laws made there under as given below.

Details of the deviations / unauthorized constructions:

1. You have not obtained the building permission from GHMC.
2. You have Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor without taking prior permission from GHMC and also not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram.
3. This office is directing you to stop the unauthorized construction work and also directing you to not to proceed with any further construction activities.

Photograph of the unauthorized construction:

సిద్ది వినాయక నగర్ ఐదంస్తుల అక్రమ కట్టడానికి ఇచ్చిన "స్పీకింగ్ ఆర్డర్"




In this regard, a show cause notice was issued to you vide reference 3rd cited, instructing to submit reply as to why action shall not be taken against the unauthorized construction TS-bPASS Act 2020/ GHMC Act 1955.

Further, it is also to inform that you have not submitted any reply to this office notice, which implies that you do not have any reply to say and you are admitting that the above mentioned unauthorized construction is being done by you knowingly, which is highly offensive and contrary to the provisions of TS-bPASS Act 2020/ GHMC Act 1955.

Hence, you are hereby directed to remove the unauthorized construction within (15) days from the date of receipt, failing which same will be removed departmentally and the expenses incurred will be recovered from you.

Dy. Commissioner
Gajularamaram Circle-26, GHMC

To
The Owner/Occupier,
Beside Sri Mallikarjuna Washing Center,
Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram.



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER

To,

Sri. CHOEL BHERARAM
S/o CHOEL PUKARAMJI
HOUSE NO . 3-269, SURARAM X ROAD

| | |
|---|---|
| Application No / Permit No | 349349/GHMC/21057/2023 |
| Permit No. | 349349/11580/GHMC/2023 |
| Date | 01-12-2023 |

Sir/Madam,


Sub: Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 79.85 Sq.Meters (95.5 Sq.Yds)situated at Plot No/House No: PLOT NO. 16 AND HOUSE NO 02-018/1/NR, Street/Road: Road, Locality: Suraram, Survey No: 112, Suraram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

Ref:
1. Your Application dated: 01-12-2023
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Sri CHOEL BHERARAM | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 112 | Plot No | PLOT NO. 16 AND HOUSE NO 02-018/1/NR |
| 2 | Unapproved Layout | N/A | | |
| 3 | Street/Road | Road | Locality | Suraram |
| 4 | Village Name | Suraram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |

నర్సాపూర్ హైవే పక్కన అక్రమ నిర్మాణానికి,ం సర్కిల్-26 పర్మిషన్..



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | Mandal Name | Quthbullapur | | | | | | |
| 7 | Zone Name | Kukatpally Zone | | | | | | |
| 8 | District Name | Medchal - Malkajgiri | | | | | | |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | | | | | | | |
| 1 | Extent of Plot | 79.85 Sq.Mtrs (95.5 Sq.Yds) | | | | | | |
| 2 | Road Affected area | 45.3 Sq. Yards | | | | | | |
| 3 | Net Plot Area | 50.2 Sq. Yards | | | | | | |
| 4 | Floors | | Ground Floor | Upper Floor/s | | Parking Floor/s | | |
| a | Use | Sub-use | Area (Sq. Yards) | No | Area (Sq. Yards) | Level | No | Area (Sq. Yards) |
| b | Residential | Individual Residential Building | 0.0 | 2 | 60.0 | Stilt | 1 | 30.0 |
| 5 | No of floors | Stilt for Parking + 2 Upper Floor | | | | | | |
| 6 | Height | 6 Mts | | | | | | |
| 7 | Setbacks (Mts) | Front | Rear | | Side-I | | Side-II | |
| | | 3.0 | 0.0 | | 0.0 | | 0.0 | |
| 8 | No. of Rain Water Harvesting Pits | 1 | No. of Trees | | 3 | | | |
| D | MORTGAGE DETAILS | | | | | | | |
| 1 | Mortgage Area | N/A | | SRO | N/A | | | |
| 2 | Floors Handed Over | N/A | | Date | N/A | | | |
| 3 | Mortgage No | N/A | | Market Value | ₹ 8100.0 | | | |
| E | DETAILS OF PAYMENT | | | | | | | |
| 1 | 14% Open Space Contribution Charges On Prevailing Market Value | | | | ₹ 56922.4 | | | |
| 2 | Development Charges on site area as per G.O.Ms No.223 MA, Dt:30-08-2016 | | | | ₹ 5246.25 | | | |
| 3 | Compound Wall Fee | | | | ₹ 700.0 | | | |
| 4 | Rain Water Harvesting Charges | | | | ₹ 401.36 | | | |
| 5 | Vacant Land Tax | | | | ₹ 2195.58 | | | |
| 6 | Postage/ Advertisement Charges | | | | ₹ 100.0 | | | |
| 7 | Building Permit Fee | | | | ₹ 501.7 | | | |
| 8 | TS-bPASS User Charges | | | | ₹ 1000.0 | | | |
| 9 | Development Charges on Built Up Area as per G.O.Ms No.223 MA, Dt:30-08-2016 | | | | ₹ 6271.25 | | | |
| 10 | Betterment and external betterment Charges on built up area | | | | ₹ 5017.0 | | | |
| 11 | Regularization charges with ref to the land value | | | | ₹ 3357.6 | | | |

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..

# ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్‌పై నిఘా పెట్టండి..





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

## నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాలి..



**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్, ఆగస్టు 22** ఇంటింటి చెత్త సేకరణ, ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. గురువారం ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై డాక్టర్ ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి సర్కిల్ ఏఎమ్‌హెచ్ఓ డాక్టర్ లావణ్య, రాంకీ సంస్థ, చర్లపల్లి కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్వచ్ఛ ఆటో వాలాలతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల సంఖ్యను పెంచాలని ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ మెకానిజంను అన్ని విధాల ఆధునికరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రాంకీ సంస్థ ప్రతినిధులకు స్పష్టం చేశారు. రాంకీ సంస్థ వాహనాల పెంపు ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై వారం రోజుల వ్యవధిలో సమూలంగా మార్పులు జరగాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి అధికారులను రాంకీ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు కాసం మైపాల్ రెడ్డి, ఎంపల్లి పద్మారెడ్డి, బైరి నవీన్ గౌడ్, కుమారస్వామి, గంప కృష్ణ, ఎస్ ఏ రహీం, సారా అనిల్ ముదిరాజ్, సారా వినోద్, నవీన్, నరసింహ వంశరాజ్, రాజు పాల్గొన్నారు

# తల్లిని హత్య చేసిన.. తాగుబోతు తనయుడు..

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన..

- **తాగుడుకు బానిసైన నిందితుడు.. తాగొద్దని మందలించిన తల్లి..**
- **తాగుబోతు భర్తను వదిలి దూరంగా ఉంటున్న నిందితుని భార్య..**
- **అనుమానంతో కొడుకును పోలీసులు విచారణ..! కొడుకే నిందితుడిగా నిర్ధారణ..**



మృతురాలు యాదమ్మ(64).. ఫైల్ ఫోటో..



తల్లిని హతమార్చిన తనయుడు వేణు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగస్టు 22:** దాగుడుకు బానిసైన తనయుడు.. తాగుబోతును భార్య వదిలించుకుని వెళ్ళిపోయింది. నిత్యం మత్తులో తూగుతున్న కొడుకును మందలించిన పాపానికి తనయుడు కడతేర్చిన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళ్ళితే.. కుత్బుల్లాపూర్‌లో యాదమ్మ (64) అనే వృద్ధమహిళ, కుమారుడు వేణు నివాసం ఉంటున్నారు.. వేణు తాగుడుకు బానిస కావడంతో కట్టుకున్న భార్య కూడా వదిలి వెళ్లిపోయింది.. బుధవారం రాత్రి యాదమ్మ శరీరంపై గాయాలతో విగతజీవిగా పడిఉండడంతో బంధువులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. కొడుకు వేణు మీద అనుమానంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించారు..విచారణలో వేణును నిందితుడిగా గుర్తించారు.. రోజూ తాగుతున్న కొడుకును తల్లి యాదమ్మ మందలించగా కొడుకు వేణు పదునైన డోరు చిలుకుతో కొట్టడంతో తీవ్రగాయాలతో ఆమె మరణించినట్లు తేల్చారు.. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన జీడిమెట్ల పోలీసులు, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కోవర్టుల పై మావోయిస్టుల డేగ కన్ను మేడ్చల్ జిల్లా వాసి రాధ హత్య

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ మేడ్చల్, ఆగస్టు 22:** నర్సింగ్ విద్యార్థిని పల్లెపాటి రాధను మావోయిస్టులు హతమార్చారు. రాధ అలియాస్ నీల్సో ఆరేళ్ల క్రితం మావోయిస్టు పార్టీలో చేరింది. పోలీసులకు కోవర్టుగా మారిందని సమాచారంతో మావోయిస్టులు హతమార్చారు. ఈ మేరకు ఒక .లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది. మూడు నెలల క్రితమే రాధ పై అనుమానం తో కమాండర్ బాధ్యతల నుంచి తొలగించారు. రాధ పార్టీ కీలక సమాచారాన్ని ఇంటెలిజెన్స్ పోలీసులకు వెల్లడించిందంటూ మావోయిస్టు పార్టీ పేర్కొంది

## అన్నవరం లో పెళ్లి సందడి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కాకినాడ/అన్నవరం, ఆగస్టు 22:**అన్నవరం సత్యదేవుని సన్నిధిలో పెళ్లి బాజాలు మారుమోగాయి. గురువారం, శుక్రవారాలు అన్నవరం దేవస్థానం లో రెండు వందల నుండి 250 పెళ్లి లు జగిగే అవకాశ వున్నాయి.

సత్యదేవుని సన్నిధిలో రెండు కొండలు వున్నాయి, రత్నగిరి, కొత్త కొండ సత్యగిరి దీని విస్తీర్ణం 303 ఎకరాలు, దీనిపై హరిహర సదన్, శివ సదన్, కలిపి 280 గదులు, విషు సదన్, 36 మెరేజి హాల్స్, ఉచిత కల్యాణ మండపం లు 28 వున్నాయి, ఇవి పూర్తి పుల్ అయినట్లు సమాచారం. అలాగే ఖాళీ ప్రదేశాలు బుక్కైనట్లు తెలిసింది. ఇవి కాకుండా డోనార్ కాటేజీ లు పుల్...

రత్నగిరి కొండ దీనిపైన ప్రకాష్ సదన్, సీతారామ సత్రం, ఓల్డ్ సీసీ, న్యూ సీసీ సత్రాలు, మొత్తం ఖాళీ ప్రదేశాలు పుల్, అనే చెప్ప వచ్చు...ఇప్పటికే 30 శాతం రిజ్వేషన్లను, అన్ లైన్ లో రూమ్స్ బుక్, నాయకులు సిఫార్సులు లేఖలు..ఈనెల శ్రావణ మాసం లో పెద్ద ముహూర్తా లు 22,23 తేదీలే.అన్నవరం దేవస్థానం లో ఈ రెండు రోజుల్లో 200 నుండి 250 పెళ్ళిలు జరిగే అవకాశం ఉందని పండితులు చెబుతున్నారు..

## ఈ నెల 23న వానపల్లిలో సీఎం సభ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కోనసీమ, ఆగస్టు 22:** కొత్తపేట నియోజకవర్గం, వానపల్లి లో ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రామసభ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వానపల్లి వేదికగా ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి ఆ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ తో పాటు మరికొన్ని ప్రదేశాలను పరిశీలించారు, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తో పాటు ఎస్పి బి.కృష్ణారావు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఉన్నారు .ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆంక్షల్లేని రుణమాఫీ కావాలి..

### దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు బీఆర్ఎస్ ధర్నా..





**దుండిగల్, పెన్ పవర్, ఆగష్టు 22** రైతులకు ఎటువంటి ఆంక్షల్లేని రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు.. అధిష్టానం ఆదేశాల మేరకు గురువారం కుత్బుల్లాపూర్ బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలిచేందుకు బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతులందరికీ రెండు లక్షల లోపు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని దుండిగల్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సన్న శ్రీశైలం యాదవ్, శంభీకృష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మిద్దెల బాల్రెడ్డి, కస్తూరి బాల్ రాజ్ , పుప్పాల భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# వేరే లెవెల్ లోకి పిఠాపురం నియోజకవర్గం


**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కాకినాడ, ఆగస్టు 22:** మూడు నెలల కింది వరకు ఓ లెక్క. ఇప్పుడు ఇంకో లెక్క. ఇప్పుడు పిఠాపురం అందరి పురం అయిపోయింది. మెగా కుటుంబమే కాదు.. సినీ ఆరిస్టులు, పవన్ కల్యాణ్ అభిమానులు అందరూ.. తమది పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని చెప్పుకొంటున్నారు. ఏపీలో 175 నియోజకవర్గాలు ఒక ఎత్తు అయితే.. పిఠాపురం సెగ్మెంట్ మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అయిపోయింది. కారణం జనసేనాని పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటమే. ఎన్నికలకు ముందు వరకు అన్ని నియోజకవర్గాలలాగే పిఠాపురం కూడా ఓ సెగ్మెంట్. ఇప్పుడు పిఠాపురం సినీ, పొలిటికల్ హబ్‌గా మారుతోంది.ఏపీలో పవన్ సొంత నియోజకవర్గం ఏది అంటే.. ఆయనకు కూడా అది బిగ్ క్వశ్చన్‌గానే ఉండేది. తాను అందరివాడిగా ఉండాలని అనుకుంటానని చెప్పేవారు పవన్. తనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఉండాలన్న ఆలోచన కూడా లేదని చెప్పుకొచ్చేవారు. అయితే ఇప్పుడు పవన్ కేరాఫ్ పిఠాపురం అయిపోయింది. ఆయనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఏర్పడింది. పవన్ కూడా తన మంత్రిత్వ శాఖలలో ఏ కొత్త నిర్ణయం తీసుకున్నా పిఠాపురం నుంచే ప్రారంభించాలని ఆదేశిస్తున్నారు. అక్కడ ఇల్లు కూడా తీసుకున్నారు.పవన్ సోదరుడు నాగబాబు పిఠాపురం నియోజకవర్గ బాధ్యతలను చూస్తున్నారు. పవన్ అందుబాటులో ఉన్నా



లేకున్నా నాగబాబు మాత్రం జన సైనికులకు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. జనసేనకు దక్కిన ఏకైక ఎమ్మెల్సీ సీటుని గెలిచిన హరిప్రసాద్ కూడా పిఠాపురాన్ని దత్తత తీసుకుంటానని చెప్పారు. ఇక జనసేన నాయకులు పలువురు పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటికి వచ్చింది. మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ పిఠాపురంలో అపోలో హాస్పిటల్‌ను నిర్మించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం అవసరమైన భూమి కోసం సెర్చ్ చేస్తున్నట్లు టాక్. రామ్‌చరణ్ సతీమణి ఉపాసన అపోలో యాజమాన్యంలో భాగం కావడంతో.. త్వరలోనే పిఠాపురంలో తమ ప్రాజెక్టును స్టార్ట్ చేస్తారని తెలుస్తోంది.మెగా కుటుంబం లో చాలా మంది హీరోలు ఉన్నారు. వారంతా కూడా తమకు తోచినట్లుగా పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకుని డెవలప్ చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే పవన్ పుణ్యమా అని పిఠాపురంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. పవన్ మీద అభిమానంతో చాలామంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి భూములు కొని తమ ప్రాజెక్టులు పెట్టాలని అనుకుంటున్నారు. వీటితో పాటు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. మెగాస్టార్ చిరంజీవి తన మూవీ విశ్వంభర ప్రీ రిలీజ్ ఫంక్షన్ పిఠాపురంలో నిర్వహిస్తారని అంటున్నారు.ఎన్నికల్లో చెప్పినట్లుగానే పిఠాపురం నియోజకవర్గాన్ని.. ఏపీలోనే వేరే లెవల్‌కు తీసుకెళ్తున్నారు పవన్. రాజకీయ జీవితంలో కొనసాగినంత కాలం పవన్ పిఠాపురం నుంచే పోటీ చేస్తారన్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వ నిధులతో పిఠాపురం రూపురేఖలు మార్చేందుకు పవన్ ప్లాన్ చేస్తున్నట్లు జనసైనికులు చెప్తున్నారు.

# తెలంగాణలో మాటల మంటలు

**స్టేట్ బ్యూరో పెన్‌పవర్ హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణ రాజకీయాల్లో మాటలు కోటలు దాటుతున్నాయి. నేతలు నిగ్రహం కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు ఇంకా తాము ప్రతిపక్షంలోనే ఉన్నామన్నట్లు వ్యవహరిస్తుండగా, అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు తాము ఇంకా అధికారంలో ఉన్నామన్న భావనలోనే అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. ఈధోరణి అధికార పార్టీ నేతల్లో మరింత అసహనం పెంచుతోంది. అధికారంలో లేకపోయినా అధికారంలో ఉన్న నేతలను ధూషించడాన్ని సహించలేకపోతున్నారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డే ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలను అటాక్ చేస్తున్నారు. విపక్షంలో ఉన్నపట్టిలాగే దూకుడు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును తన పదునైన మాటలతో చీల్చి చెండాడుతున్నారు. అధికారం చెప్పట్టినప్పటి నుంచి ఇదే దూకుడు కొనసాగిస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ తన ప్రభుత్వాన్ని పడగొట్టి మళ్లీ అధికారంలోకి వస్తామని బెదిరించడంతో ముందుగా బీఆర్ఎస్ పార్టీనే సగం ఖాళీ చేసేసి కేసీఆర్‌కు పెద్ద షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలలో కూడా బీఆర్ఎస్ పార్టీని దెబ్బ కొడితేనే కేసీఆర్‌ని కట్టడి చేయగలమని గ్రహించి దెబ్బ తీసి, ఫామ్‌హౌస్‌లో నుంచి బయటకు రాకుండా కట్టడి చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ఉద్యమంతో రాజకీయంగా ఎదిగారు. అంతకుముందు రాజకీయాల్లో ఉన్నా? తెలంగాణ ఉద్యమమే కేసీఆర్‌కు గుర్తింపు తెచ్చింది. ముఖ్యమంత్రిని చేసింది. ఇక రేవంత్‌రెడ్డి కూడా రాజకీయాల్లో అంత సుఖమైన ప్రయాణం సాగించలేదు. అనేక డక్కీమొక్కీలు తిన్నారు. టీడీపీలో ఓటుకునోటు కేసు.. కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటూ ముఖ్యమంత్రి స్థాయికి వచ్చారు. శ్రీరాముడు వానర సైన్యంతో మహా శక్తిశాలి అయిన రావణుడిని వదించిన్నట్లే, తన మాట అసలు వినని వానర సైన్యం వంటి కాంగ్రెస్ నేతలను వెంటబెట్టుకొని రేవంత్ రెడ్డి, రాజకీయాల్లో అపర



చాణక్యుడని పేరు గుర్తింపు ఉన్న కేసీఆర్‌ను ఎన్నికల్లో ఓడించారు. పామ్‌హౌస్‌కు పరిమితం చేశారు. కేసీఆర్ అంతటివాడిని రేవంత్ రెడ్డి ఓడగొట్టారనే విషయం మరిచిన కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ సీఎం రేవంత్‌రెడ్డికి కొరకరాని కొయ్యలా తయారయ్యారు. ముప్పు తిప్పలు పెడుతున్నారు. సబ్జెక్ట్, లెక్కల ఆధారంగా రేవంత్‌రెడ్డిని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రేవంత్ రెడ్డికి కావలసింది కూడా అదే. లేకుంటే ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యల జాబితా కొండంత ఉంది. కేటీఆర్, హరీశ్‌రావుతో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు పోరాటాలు చేస్తూ ప్రజల దృష్టిని సమస్యలపై నుంచి మళ్లిస్తున్నారు. ఇక కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాకపోయినా, రేవంత్ రెడ్డి దూకుడు, వ్యూహాలను, వైఫల్యాలను నిశితంగానే గమనిస్తున్నారు. కవిత జైలు నుంచి బయటకు వచ్చేశాక కేసీఆర్ కూడా ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి రేవంత్ రెడ్డి దూకుడుకి చెక్ పెడతారని తెలుస్తోంది. ఆ ప్రయత్నంలోనే కేసీఆర్ బీజేపీ పెద్దలతో తెర వెనుక రాయబారాలు నడుపుతున్నారని రేవంత్‌రెడ్డి స్వయంగా ఆరోపిస్తున్నారు. అంటే కేసీఆర్ వలన ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డి కూడా గ్రహించిన్నట్లు భావించవచ్చు. అందుకే కాంగ్రెస్ మంత్రులు కోరుకుంటున్న స్వేచ్ఛ, గౌరవం, ప్రాధాన్యత ఇస్తూ రేవంత్ రెడ్డి ఎవరూ పక్క చూపులు చూడకుండా జాగ్రత్తపడుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేతులు కలిపినా ఎదుర్కొనేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేస్తున్నారు. అయితే అది అంత ఈజీ కాదంటున్నారు నిపుణులు. అందుకే ఇద్దరూ కలవకూడాదనే తరచూ కుమ్మక్కు ఆరోపణలు చేస్తున్నారు. ఒకవేళ కలిస్తే అప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయం కూడా రేవంత్ రెడ్డి చాలా ముందే పసిగట్టారని చెప్పవచ్చు. అందుకే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే అభినందనలు తెలిపి విభజన సమస్యలపై చర్చలకు ఆహ్వానించారని అనుకోవచ్చు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఉండటం చంద్రబాబు నాయుడుకి ఎంత ముఖ్యమో, అదేవిదంగా ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడుగా ఉండటం రేవంత్‌రెడ్డికి కూడా అంతే అవసరం. అప్పుడే వారు తమ ఉమ్మడి శత్రువులు జగన్, కేసీఆర్‌ను కట్టడి చేయగలుగుతారు. అందుకే రేవంత్ రెడ్డి కాస్త దూకుడుగానే ముందుకు సాగుతున్నారు. ఈ దూకుడు, వ్యూహాలు, అప్రమత్తం మాత్రమే సరిపోదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, సమస్యలు తీర్చడం కూడా చాలా అవసరం.

# వైరాలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఖమ్మం ఆగస్టు 22:** ఖమ్మం జిల్లా వైరాలో సీఎంఆర్ఎఫ్ చెక్ లు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 183 మంది లబ్ధిదారులకు ఎంపీ రామసహాయం. రఘురామిరెడ్డి , ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం ఎంపీగా పోటీ చేసినప్పుడు వైరా నియోజకవర్గంలో ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. వైరా నియోజకవలోని ప్రజలందరికీ రుణపడి ఉండి వాళ్ళ రుణం తీర్చుకుంటామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స



చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పార్వతీపురంలో భారీ వర్షం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ పార్వతీపురం మన్యం, ఆగస్టు 22:** పార్వతీపురంలొ బుధవారం రాత్రి కురిసిన భారీవర్షానికి పార్వతీపురం నలుమూలలు జలమయం అయ్యాయి. గణేష్ నగర్, శివారు కాలనీ లు, లోతట్టు ప్రాంతాల ల్లో వరద నీరుచేరింది. దాంతో స్థానికులు ఎదుర్కుంటున్నారు. పలు ప్రైవేటు పాఠశాల కు వెళ్లే మార్గంలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులకు అవస్థలు తప్పలేదు. పార్వతీపురం మండలం సాకి గెడ్డ వంతెన పై నుంచి ప్రమాదకరం గా వరద నీరు పారుతోంది.

## తిరుమలలో మెగాస్టార్ చిరంజీవి కుటంబ సమేతంగా శ్రీవారి సేవలో పాల్గొన్న చిరు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ తిరుమల, ఆగస్టు 22:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి దర్శించుకున్నారు. గురువారం ఉదయం శ్రీవారి మేల్కొలుపు సేవైన సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా?. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి చిరంజీవిని పట్టువస్త్రంతో సత్కరించారు. చిరు జన్మదినం సందర్భంగా స్వామి వారి సేవలో పాల్గొనటం విశేషం. ఆలయం వెలుపల వచ్చిన చిరంజీవిని చూసేందుకు భారీ స్థాయిలో అభిమానులు ఎగబడ్డారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు భక్తులు, అభిమానులు ఆసక్తి చూపారు.

## శ్రీవారి సుప్రభాత కుటుంబ సమేతంగా సేవలో పాల్గొన్న మంత్రి ఆనం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ తిరుమల, ఆగస్టు 22:** తిరుమల శ్రీవారిని ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం శ్రీవారి మేల్కొలుపు సేవైన సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా?. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ?. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ పవన్ కళ్యాణ్ కు, సహచర మంత్రులకు, రాష్ట్ర ప్రజలకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మంచి సుపరిపాలన అందించడం ద్వారా ప్రజలకు మేలు కలగాలని స్వామి వారిని ప్రార్థించానన్నారు. టీటీడీలో అనేక అంశాలపై రాష్ట్ర విజిలెన్స్ విచారణ సాగిస్తుందని తెలిపారు. నివేదిక ఆధారంగా తప్పు చేసింది ఎంత పెద్దవారైనా సరే శిక్ష పడేలా చేస్తామన్నారు.

# మళ్లీ యాక్టివ్ గా రామ్ మాధవ్


**న్యూస్ డెస్క్, పెన్‌పవర్, ఆగస్టు 22:** జమ్ము-కశ్మీర్ తో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోకి భారతీయ జనతా పార్టీని తీసుకెళ్లడంలో కీలక నేత రామ్ మాధవ్ కృషి ఉందని కార్యకర్తల నుంచి కీలక నేతల వరకు అంగీకరించారు. జమ్ము-కశ్మీర్ లో 2015లో పీడీపీతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో ఆయన పాత్ర కీలకమైంది. బీజేపీని ఆ రాష్ట్ర ప్రభుత్వంలో చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. నాలుగేళ్ల తర్వాత మరోసారి ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించింది ప్రభుత్వం. ఇందుకు బీజేపీలో పెద్ద చర్చలే సాగాయి. త్వరలో జమ్ముకశ్మీర్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కో ఇన్ చార్జిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు రామ్ మాధవ్ ను పార్టీ నియమించింది. ఇక ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జరుగుతున్న ఎన్నికలు కూడా కావడం గమనార్హం. కాగా, ఐదేండ్ల పాటు పార్టీలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రామ్ మాధవ్ ను 2020లో పార్టీ ఆ పదవి నుంచి తొలగించింది. 2021లో తిరిగి ఆర్ఎస్ఎస్ కేంద్ర కమిటీలో చేరారు. జమ్ము కశ్మీర్ తో పాటు ఈ శాన్య రాష్ట్రంలో బీజేపీ




ప్రస్థానంపై నేతలు, కిందిస్థాయి నేతలో రామ్ మాధవ్ కృషిపై విస్తృత చర్చ జరుగుతున్నది. జమ్ము కశ్మీర్ ఎన్నికల కోసం రామ్ మాధవ్ ను తేవడం వెనుక ఆయన సమర్థత, నిబద్ధతను పార్టీ మరోసారి గుర్తించినట్లు అయ్యింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల మధ్య కొంత గ్యాప్ ఏర్పడిందనే ఊహాగానాలను తోసిపుచ్చుతూ ఈ నియామకం జరిగింది. ఆయనకు అప్పగించిన బాధ్యతల్లో ఎన్నో విజయాలను గతంలో నమోదు చేసుకున్నారు. ఇక జమ్ముకశ్మీర్ లో బీజేపీ ఊహించిన ఫలితాలు సాధిస్తే, రామ్ మాధవ్ కు మరింత అగ్రపీఠం దక్కుతుందనడంలో అతిశయోక్తి లేదు. రామ్ మాధవ్ గురించి ఒక కార్యకర్త మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే కీలక ఆర్కిటెక్ట్ గా మాధవ్ ప్రయాణం ఉంటుందని, ఇది ఆయన ప్రయాణంలో పునర్నిర్మాణం లాంటిదని పేర్కొన్నారు. 2020లో తనను పదవి నుంచి తొలగించిన తర్వాత ఆర్ఎస్ఎస్ లో ఇండియా ఫౌండేషన్ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండిపోయాడు. విదేశాంగ విధాన ఆలోచనలను రూపొందించడంలో నిమగ్నమయ్యాడు. డజనుకు పైగా పుస్తకాలు రాసిన ఆయన మేధస్సు, వ్యూహాత్మక ఆలోచనలకు మంచి పేరుంది. బీజేపీని పలు రాష్ట్రాల్లోకి తీసుకెళ్లడంలో ఆయన వ్యూహాలు గతంలో గట్టిగా పని చేశాయి. ఇక పార్టీలోని చాలా మంది సీనియర్ నాయకుల వలే కాకుండా రామ్ మాధవ్ పార్టీ కార్యకర్తలను ప్రేరేపించగలడు. అతని వాక్చాతుర్యం ఆర్ఎస్ఎస్ లో కీలకంగా ఎదిగేలా చేసింది. బహుముఖ ప్రతిభాశాలిగా ఆయన ఎలాంటి కష్టసాధ్యమైన పనులైనా సాధించగలడనే పేరుంది. కశ్మీర్ లో ప్రస్తుతం ఆయన సేవలు అవసరం. కశ్మీర్ గురించి పలు సందర్భాల్లో ఆయన మాట్లాడారు. జేకే శాంతి ప్రక్రియలో స్థానికులను భాగస్వాములను చేయాలి వాదించిన బీజేపీ నేతల్లో ఆయన ఒకరు. కేంద్రం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, కశ్మీర్ గురించి చర్చల్లో స్థానిక ప్రాతినిధ్యం లేకపోవడం తీవ్రమైన సమస్యగా ఆయన గతంలో పలుమార్లు అభిప్రాయపడ్డారు. జమ్ముకశ్మీర్ లో నిర్వహించే ప్రతి రాజకీయ కార్యక్రమంలో స్థానికుల పాత్ర ఉండాలనేది ఆయన మాట. అదే జమ్ము కశ్మీర్ లో రామ్ మాధవ్ కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇక రానున్న ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలు రామ్ మాధవ్ సాధిస్తారో వేచిచూడాలి.

# రాజధానిపై వైసీపీ సేమ్ స్టాండ్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 22:** ఎన్నికల్లో ఓటమి ఎదురైనా వైసీపీ తీరులో మార్పు రావడం లేదు. ఈ ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయం సాధిస్తామని వైసిపి ధీమా వ్యక్తం చేసింది. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేశామని.. ప్రజలు ఆశీర్వదిస్తారని భావించింది. కానీ వైసీపీ ఒకటి తలిస్తే.. ప్రజలు మరోలా తీర్పు ఇచ్చారు. దారుణ ఓటమిని అంటగట్టారు. అటు మూడు రాజధానులు అంటూ హడావిడి చేసిన ఆ ప్రాంతీయులు సైతం ఆదరించలేదు. పాలనా రాజధానిగా విశాఖను ప్రకటించినా అక్కడి ప్రజలు ఆహ్వానించలేదు. అయినా సరే వైసిపి తీరు మారడం లేదు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినా అదే పల్లవి వీడడం లేదు. తాజాగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈరోజు ఆయన శాసనమండలిలో పదవి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా మూడు రాజధానుల అంశంపై మరోసారి మాట్లాడారు. ఇప్పటికీ వైసీపీ స్టాండ్ అదేనని చెప్పారు. అందులో మార్పు వస్తే తామే ప్రకటిస్తామని తేల్చేశారు. కూటమి ప్రభుత్వానికి కేవలం 75 రోజులు మాత్రమే అయ్యిందని.. కొంత సమయం ఇచ్చి మాట్లాడుతామని బొత్స తేల్చి చెప్పారు. అంతవరకు సమయం కావాలని అడిగారు. అయితే మూడు రాజధానుల విషయంలో ప్రజా తీర్పు స్పష్టంగా




కనిపించినా.. వైసిపి తీరు మారకపోవడం విమర్శలకు తావిస్తోంది. 2014లో నవ్యాంధ్రప్రదేశ్ లో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం. నాడు అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించింది. సాక్షాత్ నాటి ప్రధాని నరేంద్ర మోడీ వచ్చి శంకుస్థాపన చేశారు. కీలక నిర్మాణాల పనులను సైతం ప్రారంభించారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. అమరావతి రాజధానిని మార్పు చేసింది. ఆ స్థానంలో మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. ముఖ్యంగా విశాఖను పాలనా రాజధానిగా చేసింది. అయితే విశాఖ తో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు దీనిని ఆహ్వానించలేదు. అలా జరిగితే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి ఎందుకు ఎదురయింది. ఈ ఎన్నికల్లో అయితే ఉత్తరాంధ్రలో వైసిపి తుడుచుపెట్టుకుపోయింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అమరావతి రాజధానిపై దూకుడుగా ముందుకు సాగుతోంది. అటు కేంద్ర ప్రభుత్వం సైతం సహకరించేందుకు ముందుకు వస్తోంది. కీలకమైన ప్రాజెక్టులను అమరావతికి కేటాయిస్తోంది. రోడ్డు, రైలు రవాణాలో కీలక ప్రాజెక్టులను మంజూరు చేసింది. అదే సమయంలో కేంద్ర బడ్జెట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించింది. ఇలా అమరావతి విషయంలో కీలక అడుగులు పడుతున్నాయి. అయినా సరే వైసీపీ ఇంకా మూడు రాజధానుల స్టాండ్ తోనే కొనసాగుతుండడం విశేషం. ఐదేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి కావడం ఖాయం. అమరావతిని తప్పించి రాజధానిని మార్చడం కూడా అసాధ్యం. గత అనుభవాల దృష్ట్యా దానిని ఒక చట్టంలా మార్చేస్తారు. ఈ విషయంలో చంద్రబాబు తప్పకుండా ముందు చూపుతో వ్యవహరిస్తారు. ఇప్పటికే మూడు రాజధానుల విషయాన్ని ప్రజలు తప్పు పట్టారు. వ్యతిరేకంగా ప్రజా తీర్పు ఇచ్చారు. అయినా సరే వైసీపీ వైఖరిలో మార్పు రావడం లేదు. మున్ముందు ఇది వైసీపీకి ఇబ్బందులు తెచ్చే విషయమే. అందుకే రాజధానుల విషయంలో సరైన స్టాండ్ తీసుకోవాల్సిన అవసరం వైసీపీకి ఉంది.

# అన్ స్టాపబుల్ లో రేవంత్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 22:** బాలకృష్ణ డైలాగ్ చెబితే ఫ్యాన్స్ కి రోమాలు నిక్కబొడుస్తాయి. మాస్ హీరోగా బాలకృష్ణను నిలబెట్టిన అంశాల్లో ఆయన డైలాగ్ డెలివరీ ఒకటి. అయితే ఆఫ్ స్క్రీన్ లో బాలకృష్ణ తడబడతాడు. ఆయన మంచి వ్యాఖ్యాత కాదు. పదాలు వెతుక్కుంటూ మాట్లాడతారు. బాలయ్య స్పీచ్ పలుమార్లు ట్రోల్స్ కి గురైంది. ఈ క్రమంలో బాలకృష్ణ హోస్ట్ గా టాక్ షో అనగానే అందరూ నవ్వుకున్నారు. అన్ స్టాపబుల్ అట్టర్ ఫ్లాప్ కావడం ఖాయమని డిసైడ్ అయ్యారు.కానీ బాలయ్య అందరి అంచనాలు తలకిందులు చేశాడు. బాలయ్య హోస్టింగ్ ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసింది. తెలుగు ఎంటర్టైన్మెంట్ యాప్ ఆహాలో ప్రసారమైన అన్ స్టాపబుల్ సీజన్ వన్ గ్రాండ్ సక్సెస్. ఆయన గెస్ట్స్ ని ట్రీట్ చేసిన తీరు మెప్పించింది. అలాగే అన్ స్టాపబుల్ షోని ఇతర టాక్ షోలకు భిన్నంగా డిజైన్ చేశారు. గెస్ట్స్ లైఫ్ లో ఉన్న కాంట్రవర్సీలను బాలకృష్ణ తెరపైకి తెచ్చేవాడు. టాక్ షో ఆద్యంతం షోని సక్సెస్ చేయడంలో బాలకృష్ణ సక్సెస్ అయ్యాడు.అన్ స్టాపబుల్ షోలో టాప్ స్టార్స్ పాల్గొనడం మరొక విశేషం. మీడియా ముందుకు రావడానికి పెద్దగా ఇష్టపడని ప్రభాస్ అన్ స్టాపబుల్ షోకి వచ్చాడు. బాలకృష్ణ-ప్రభాస్ ఎపిసోడ్ చూసేందుకు ఆడియన్స్ పోటెత్తారు. దెబ్బకు ఆహా యాప్ సర్వర్లు క్రాష్ అయ్యాయి. ప్రభాస్ ఎఫైర్ రూమర్స్, పెళ్లి మేటర్ వంటి సెన్సిటివ్ క్వచ్చన్స్ బాలకృష్ణ అడిగాడు. ప్రభాస్ తనదైన శైలిలో సమాధానాలు చెప్పి తప్పించుకున్నాడు. అలాగే మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ వంటి టాప్ స్టార్స్ అతిథులుగా అన్ స్టాపబుల్ షోకి హాజరయ్యారు.బావ చంద్రబాబు నాయుడును బాలకృష్ణ ఇంటర్వ్యూ చేయడం విశేషం. చంద్రబాబు నాయుడు రాజకీయ చరిత్రలో మచ్చగా ఉన్న ఆగస్టు సంక్షోభం వీరి మధ్య చర్చకు వచ్చింది. ఎన్టీఆర్ ని అధికారం నుండి తప్పించడానికి గల కారణాలు చంద్రబాబు ఓపెన్ గా మాట్లాడాడు. గతంలో చంద్రబాబు ఎన్నడూ ఈ విషయం పై స్పందించింది లేదు. ఇలాంటి ప్రత్యేకతల కారణంగా అన్ స్టాపబుల్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.రెండు సీజన్స్ సక్సెస్ఫుల్ గా పూర్తి చేసుకున్న అన్ స్టాపబుల్ షో సీజన్ 3కి సిద్ధం అవుతుంది. దసరా కానుకగా అన్ స్టాపబుల్ సీజన్ 3 ప్రారంభం కానుందట. సీజన్ 3కి గెస్ట్స్ లిస్ట్ మైండ్ బ్లాక్ చేసేలా ఉంది. తెలంగాణాలో వైభవం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన డైనమిక్ లీడర్ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారట. అలాగే సూపర్ స్టార్ రజినీకాంత్ సైతం పాల్గొనే అవకాశం కలదట. బాలకృష్ణ అల్లుళ్ళు, కూతుళ్ల సైతం హాజరయ్యే అవకాశం కలదట. ఈ న్యూస్ టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# కోవర్టు నెపంతో మహిళా మావోయిస్టు హత్య




భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ
తేది : 21 ఆగస్టు, 2024

పత్రికా ప్రకటన

**పార్టీనీ, విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి శత్రువు అనుసరిస్తున్న కోవర్టు ఎత్తుగడల్ని తిప్పికొడదాం!**

**పోలీసుల కోవర్టు కుట్రలో భాగమై విప్లవ ద్రోహిగా మారినందుకు నీల్సో(రాధ)ను చంపివేసాం!**

ప్రియమైన ప్రజలారా!

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22:** ఓ మహిళా మావోయిస్టును పోలీసు కోవర్టుగా ముద్ర వేసిన మావోయిస్టులు దారుణంగా హతమార్చారు... ఈ ఘటన తెలంగాణ – ఛత్తీస్గఢ్ సరిహద్దులోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చెన్నాపురం సమీపాన చోటుచేసుకుంది...మావోయిస్టు పార్టీకి చెందిన పల్లెపాటి రాధ అలియాస్ నీల్సో(26) పోలీసు కోవర్టుగా వ్యవహరిస్తోందనే నెపంతో మావోయిస్టులు హతమార్చారు...మృతదేహాన్ని బుధవారం తెల్లవారుజామున చర్ల మండలం చెన్నాపురానికి వెళ్లే దారిలో గల సీఆర్పీఎఫ్ క్యాంపు సమీపాన వదిలేశారు. మృతదేహం వద్ద మావోయిస్టు పార్టీ ఆంధ్ర – ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట ఒక లేఖ కూడా ఉంచారు...ఈ మేరకు పోలీసులు ఆమె మృతదేహానికి భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలలో శవ పంచనామా చేయించాక కుటుంబ సభ్యులకు అప్పగించారు....కాగా, రాధ మెడకు ప్లాస్టిక్ తాడు కట్టి చెట్టుకు లాగడం ద్వారా ప్రాణం తీసినట్టు తెలుస్తోంది. మావోలు ఉద్యమంలో చేరిన నీల్సోను బయటకు తీసుకురావడానికి ఆమె కుటుంబ సభ్యులపై పోలీసులు తీవ్రమైన ఒత్తిడి చేశారని, ఈ క్రమంలోనే ఆమె తమ్ముడు సూర్యాన్ని ఉద్యోగం పేరుతో పోలీసులు లొంగదీసుకున్నారని మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు....పోలీస్ ఏజెంట్గా మారిన సూర్యం తన అక్క నీల్సో ద్వారా మావోయిస్టులకు సంబంధించిన కీలక సమాచారాన్ని పోలీస్ ఇంటెలిజెన్స్ వర్గాలకు అందించాడని ఆరోపించారు. నీల్సో వ్యవహార శైలి నచ్చక మూడు నెలల క్రితమే కమాండర్ బాధ్యతల నుంచి తప్పించామని తెలిపారు.... ఆ తర్వాత ప్రజాకోర్టు నిర్వహించగా చేసిన తప్పులను రాధ అంగీకరించిందని.. ఫలితంగా ఆమెకు మరణశిక్ష విధించామని ప్రకటించారు...

**హేయమైన చర్య : ఎస్పీ రోహిత్ రాజు**

మావోయిస్టు పార్టీ నాయకుల వేధింపులు తట్టుకోలేక పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలనుకున్న దళిత యువతి బంటి రాధ ఆలియాస్ నీల్సోను అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య అని భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్రాజు అన్నారు.... సామాజిక న్యాయమంటూ మాటలు చెప్పే మావోయిస్టులు ఇతరులను వదిలేసి కేవలం దళితురాలైన రాధను ఎందుకు చంపారో సమాధానం చెప్పాలని సూచించారు.


**రాధ అలియాస్ నీల్సో ప్రస్థానం..**

మావోయిస్టు చేతిలో హతమైన రాధ స్వస్థలం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్నగర్ పరిధి న్యూ ఇందిరానగర్ కాలనీ. ఎస్సీ (మాదిగ) సామాజివర్గానికి చెందిన పల్లెపాటి బాలయ్య, బాలమ్మ దంపతుల కుమార్తె రాధ 2017లో డీఎంఎల్టీ(యూజీ) పూర్తి చేసింది. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితురాలై 2018లో పార్టీలో చేరింది. ఆ తర్వాత అంచెలంచెలుగా జోన్ మిలటరీ ఇన్స్ట్రక్టర్గా, సెంట్రల్ కమిటీ సభ్యులకు రక్షణ దళం సభ్యురాలిగా పనిచేసింది. చివరగా ఏఓబీ ఏరియా కమిటీ సభ్యురాలిగా ఉండగా కోవర్టు ఆరోపణలతో మావోయిస్టుల చేతిలో హతమైంది. ఆమెపై రూ.4 లక్షల పోలీసు రివార్డు ఉందని ఎస్పీ తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ తిరుమల, ఆగస్టు 22:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, ప్రముఖ సినీ నటి ధివిలు శ్రీవారి సుప్రభాత సేవలో వేర్వేరుగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా?.ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి మధ్యరాధన




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ మంత్రాలయం ఆగస్టు 22:** కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం 353వ ఆరాధనోత్సవాలలో భాగంగా నేడు శ్రీ రాఘవేంద్రస్వాములు వారు బృందవనం ప్రవేశం చేసిన శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుధేంద్ర తీర్దులు మధ్యారాధన సందర్భంగా మూల బృందవనానికి పాలతో వివిధ రకాల ఫలాలతో విశేష పంచమృత అభిషేకం నిర్వహించి తులసి అర్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి ప్రతిమను బంగారు రథం పై ఉంచి రాఘవేంద్రస్వామి సన్నిధిలో భక్తుల నామస్మరణ హర్షధ్వానాల మధ్య మఠం ప్రాంగణంలో ఊరేగించారు. మధ్యారాధన సందర్భంగా స్వామి వారి దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుండి భారీ ఎత్తున శ్రీమఠంలో భక్తులతో కిట కిట లాడింది.

## తలక్రిందులుగా నిలబడి నిరసన ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయంలో ఘటన




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఇబ్రహీంపట్నం ఆగస్టు 22:** ధరణి లోపాల కారణంగా బాధితులు ఇంకా కార్యాలయాల చుట్టు తిరుగుతునే ఉన్నారు.మండల కార్యాలయంలోనే పరిష్కరించ దగ్గ సమస్యను పరిష్కరించకుండా అశ్రద్ధ వహిస్తున్నారు. దీంతో బాధితులు ఆవేదన చెందుతున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగళ్ పల్లి సర్వే నెంబర్ 374 లోని 1-32 గుంటల భూమిని నిషేధిత జాబిత నుండి తొలగించాలని 8 నెలల నుండి ఆఫీస్ చుట్టు తిరిగిన ప్రయోజనం లేదంటు ముంబాయి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో గోల్డుమెడల్ సాధించిన జీవన్ తన భూ సమస్య పరిష్కరించండంలో అధికారులు విఫలం చెందారని,ఉన్నత చదువులు చదివిన తనకే ఇలాటి పరిస్థితి ఉంటే ఇక సామాన్యుల కు అధికారులు ఎలా అందుభాటులో ఉంటారని ఆవేదన వ్యక్తం చేశాడు. ధరణి సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎమ్మార్వో కార్యాలయంలో తలక్రిందులుగా నిలబడి తననిరసనను తెలిపారు. దీంతో తహసిల్దార్ నా దృష్టికి ఇప్పుడే వచ్చిందిదని 20 రోజులోగా సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

# 40 వేల డ్రగ్స్ ఎడిక్ట్స్




**క్రైం బ్యూరో పెన్‌పవర్ హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణలో డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మార్చుతాం అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటతో మార్పు మొదలైంది. ఉక్కుపాదం మార్క్ కన్పిస్తోంది. డ్రగ్స్, గంజాయి బ్యాచ్‌ల బెండు తీస్తున్నారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ రాష్టంగా చేయాలన్న సర్కార్ సంకల్పానికి అనుగుణంగా లా అండ్ ఆర్డర్ పోలీసు,, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్.. టీజీ న్యాబ్ ఆధ్వర్యంలో త్రిశూల్ ఆపరేషన్ కేటుగాళ్ల వెన్నులో వణుకు రేపుతోంది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు సహా జిల్లాల్లోనూ డ్రగ్ నెట్ వర్క్‌కు కళ్లెం పడుతోంది. టీవీ9తో ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో సంచలనాల అంశాలను ప్రస్తావించారు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య. నివేదికల ప్రకారం తెలంగాణ కొకైన్ వాడకంలో మూడో స్థానంలో.. గంజాయి వాడకంలో ఐదో స్థానంలో ఉందన్నారు. 40 వేల మంది కొకైన్‌కు ఎడిక్టయిన వాళ్లున్నారన్నారు..డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా కావాలంటే ముందుగా స్కూళ్లు, ఇంజినీరింగ్,మెడికల్ కాలేజీలు, వర్సిటీ క్యాంపస్‌లను డ్రగ్ ఫ్రీ చేయాల్సిన అవసరం వుందన్నారు. అలాగే పల్లెబాటలో కూడా డ్రగ్స్ కట్టడిపై సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. తెలిసో తెలియకో డ్రగ్ మాఫియా ట్రాప్‌లో పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంతో భవిష్యత్ వున్న పిల్లలు డ్రగ్స్‌కు బానిసవరం చూస్తే బాధేస్తుందన్నారు.అలాంటి వారిలో పరివర్తను తీసుకురావడం ముఖ్యమన్నారు. ఆదిశగా చర్యలు చేపడుతున్నామన్నారు సందీప్ శాండిల్య.డ్రగ్స్,గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్నారు. తనిఖీల్లో భారీగా సరుకుపట్టుపడుతోంది. అరెస్టులతో పాటు కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. రెండేళ్లలో తెలంగాణను డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా తయారవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం టీవీ9 చేస్తోన్న కృషిని ఆయన అభినందించారు. తెర వెనుకనైనా సరే పబ్‌ల్లో నైనా సరే..పల్లెబాటలో నైనా సరే ఎక్కడ డ్రగ్స్ వాడిన మక్కెలిరగొట్టి జైలుపాలు చేయడం ఖాయం. . డ్రగ్స్ కొన్నా అమ్మినా బట్వాడా చేసిన వాడినా ఇట్టే గుర్తించేలా ప్రపంచంలోనే అత్యున్నతమైన టెక్నాలజీ తెలంగాణలో అందుబాటులో ఉందిప్పుడు.హైదరాబాద్ మహానగరాన్ని గంజాయి విముక్త నగరంగా మార్చేందుకు అటు ఎక్సైజ్ ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు ఇటు తెలంగాణ నార్కోటిక్ పోలీసులు సంయుక్తంగా నడుం బిగించారు. వాళ్లు చేపట్టిన ఆపరేషన్ ధూల్‌పేట్ సత్ఫలితాలు ఇస్తోంది. గంజాయికి అడ్డాగా మారిన ధూల్‌పేట్‌ను గంజాయి రహిత ప్రాంతంగా మార్చడానికి అధికారులు వరుస దాడులు జరుపుతున్నారు. దీంతో గంజాయి ముఠాలు హడలెత్తిపోతున్నాయి. ఆపరేషన్ ధూల్‌పేట్ ముగియడానికి మరో పది రోజుల టైమ్ ఉన్నా?అంతకుముందే అక్కడినుంచి పెట్టెబేడా సర్దుకుని పారిపోతున్నాయి గంజాయి మాఫియా గ్యాంగ్స్.

**గంజాయి మాఫియా గడ్డ ధూల్‌పేట్..!**

హైదరాబాద్‌లో గంజాయి మాఫియా గడ్డ ధూల్‌పేట్. దాని అడ్డాగానే నగరం అంతటా గంజాయి అమ్మకాలు జరుగుతుంటాయి. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రతిష్టాత్మకంగా ఈ ఆపరేషన్ చేపట్టింది. పోలీసులు.. సీరియస్ యాక్షన్ ప్లాన్‌తో రంగంలోకి దిగడంతో గంజాయి సరఫరాదారులు ధూల్‌పేట్ వదిలి పారిపోతున్నారు. నెల రోజుల పాటు చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ధూల్‌పేట్‌కు వెళ్లి మరీ అక్కడ తనిఖీలు చేస్తున్నారు అధికారులు. అయితే ధూల్‌పేట్ కేంద్రంగా స్థానికుల కంటే ఇతర రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసుల విచారణలో బయటపడింది.ఆగస్టు 1న మొదలు పెట్టిన ఈ స్పెషల్ డ్రైవ్, ఈ నెలాఖరు దాకా సాగుతుంది. ధూల్‌పేట్‌లో గంజాయి ముఠాల డేటా మొత్తం సేకరించిన తర్వాతే దాడులు మొదలు పెట్టారు అధికారులు. ఇదే క్రమంలో గత 20 రోజుల్లో 29 కేసులు నమోదు చేసి 98.6 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఇప్పటివరకు జరిపిన దాడుల్లో 106మంది గంజాయి దందాలో పాల్గొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 63మందిని అరెస్ట్ చేయగా 53మంది పరారీలో ఉన్నారు. వాళ్లను అదుపులోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు. నిత్యం ఇదే దందాలో మునిగి తేలుతున్న 28మందిని బైండోవర్ చేసి, 43మందిపై చార్జిషీట్‌ను ఫైల్ చేశారు అధికారులు.

## అజ్ఞాతంలోకి గంజాయి బ్యాచ్

ధూల్‌పేట్‌లోని గంజాయి గ్యాంగుల్లో 250మంది వరకు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆపరేషన్ ధూల్‌పేట్ ప్రారంభం కాగానే?వాళ్లలో సగం మంది అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని ఎక్సైజ్ పోలీసులు చెబుతున్నారు. వీళ్లు తిరిగి యాక్టివ్ అయ్యే అవకాశం ఉండడంతో?ధూల్‌పేట్‌పై నిరంతర నిఘా పెట్టాయి ఎక్సైజ్ వర్గాలు. ఈ నెలాఖరు కల్లా ధూల్‌పేట్‌లో గంజాయి దందా ఖేల్ ఖతం చేయడానికి పక్కా ప్లాన్‌తో ముందుకు వెళుతున్నారు అధికారులు

# ఎల్ ఆర్ ఎస్ కోసం కసరత్తు...



**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్, హైదరాబాద్, ఆగస్టు 22:** ఎల్‌ఆర్‌ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) దరఖాస్తులను పరిష్కరించటంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. మూడు నెలల్లోనే ఈ దరఖాస్తులను క్లియర్ చేయాలనే ఉద్దేశ్యంతో సర్కార్ ఉంది. ఇదే విషయంపై అధికారులకు ఆదేశాలు కూడా అందాయి. సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. 75 శాతం దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు లేనట్లు తేలటంతో? ఇటీవలే దరఖాస్తుదారులకు మరో అవకాశం కూడా కల్పించింది. కావాల్సిన పత్రాలను ఆన్ లైన్ లోనే సమర్పించేలా.. సవరణకు ఛాన్స్ ఇచ్చింది. వెబ్ సైట్ లో సిటిజన్ లాగిన్ ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది.2020లో ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ ను తీసుకొచ్చారు. ఇందుకోసం గ్రామాలు, పట్టణాల్లో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ స్కీమ్ లో భాగంగా?అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియపై తీవ్రస్థాయిలో విమర్శలు రాగా? గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గింది. ఆ తర్వాత ఎల్‌ఆర్‌ఎస్ విషయంలో పెద్దగా ముందుకు వెళ్లలేదు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ?ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై ఫోకస్ పెట్టింది. సాధ్యమైనంత త్వరగా వీటిని పరిష్కరించాలని యోచిస్తోంది.2020 ఏడాదిలో చాలా మంది తమ ప్లాట్లకు సంబంధించి ఎల్‌ఆర్‌ఎస్ కు దరఖాస్తు చేసుకున్నారు. రూ. 1000 ఫీజును కూడా చెల్లించారు. ప్రస్తుతం ఈ దరఖాస్తులను పరిష్కరించే దిశగా అడుగులు పడుతున్న క్రమంలో? చాలా మందికి ఎల్‌ఆర్‌ఎస్ నెంబర్ తెలియటం లేదు. ఇందుకు సంబంధించిన పత్రాలు కూడా దొరకటం లేదని చెబుతున్నారు. అయితే ఎల్‌ఆర్‌ఎస్ నెంబర్ ను సింపుల్ గా తెలుసుకునే అవకాశం ఉంది. ఇందుకు కేవలం దరఖాస్తు చేసుకున్న సమయంలో ఫోన్ నెంబర్ ఉంటే సరిపోతుంది.

ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లు వెబ్ సైట్ లోకి వెళ్లాలి.

ఇక్కడ ఆఫీసియల్ లాగిన్, సిటిజన్ లాగిన్ కనిపిస్తుంది.

సిటిజన్ లాగిన్ పై నొక్కాలి.

ఇక్కడ మీ మొబైల్ నెంబర్ ను నమోదు చేయాలి. మీకు ఓటీపీ వస్తుంది.ఆ నెంబరును ఎంట్రీ చేయాలి. వెరిఫైయిడ్ ఓటీపీపై క్లిక్ చేస్తే మీకు హోం పేజీ ఓపెన్ అవుతుంది.ఇక్కడ అప్లికేషన్ స్టేటస్ అనే ఆప్షన్ పై కనిపిస్తుంది.దీనిపై నొక్కితే ఇక్కడ మీ అప్లికేషన్ నెంబర్ కనిపిస్తుంది. మీ వివరాలు కూడా డిస్ ప్లే అవుతాయి. మీ దరఖాస్తు యొక్క స్థితి(స్టేటస్) కూడా తెలుస్తుంది.పేమెంట్ చేసిన వివరాలను కూడా ప్రింట్ తీసుకునే అవకాశం ఉంటుంది.

**అప్ లోడ్ చేసేందుకు మరోసారి ఛాన్స్?!:**

దరఖాస్తు చేసుకున్న సమయంలో చాలా మంది ధ్రువపత్రాల వివరాలను ఇవ్వలేదు. దీంతో చాలా అప్లికేషన్లపై సందిగ్ధత నెలకొంది. దీంతో సంబంధిత పత్రాలను అప్ లోడ్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. సిటిజిన్ లాగిన్ లోకి వెళ్లి? సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ ధ్రువీకరణ పత్రం, లేఅవుట్ కాపీ వంటి డాక్యుమెంట్లను దరఖాస్తులను అప్ లోడ్ చేసుకోవచ్చు. మరోవైపు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల్లో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగరాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టరేట్లలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తున్నట్లు సర్కార్ పేర్కొంది.దరఖాస్తుదారులు ష్ట్రబిబిజూబ://శ్రీతీబ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని/శ్రీజీఎ నీబీబిబ/ వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ ను పూర్తి చేసుకునే అవకాశం ఉంది. ఇక్కడ అప్లికేషన్స్ అప్ లోడ్ ఆప్షన్ పై నొక్కి?. మీ ప్లాట్ కు సంబంధించిన పత్రాలను అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ నిర్ధారిత పత్రం, లేఅవుట్ కాపీ తదితర పత్రాలను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఈ డాక్యుమెంట్స్ 5 ఎంబీలోపే ఉండాలి. ధ్రువపత్రాలను అప్ లోడ్ చేయటం ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సర్కార్ భావిస్తోంది.